www.spmvv.ac.in

# SPMVV IN NEWS

AUGUST,2026 | VOLUME 3, ISSUE 8

## SPMVV earns 'Excellent Rank' in DSIR-PRISM TOCIC review

HANS NEWS SERVICE
TIRUPATI

SRI Padmavati Mahila Visvavidyalayam (SPMVV), Tirupati, has been awarded an Excellent Rank in the performance review of the TePP Outreach cum Cluster Innovation Centre (TOCIC) conducted by the Department of Scientific and Industrial Research (DSIR)-PRISM, New Delhi.

The Minutes of the Meeting issued by DSIR-PRISM were presented to Vice-Chancellor Prof V Uma by TOCIC coordinator Prof P Josthna and co-coordinator Dr D Sujatha in the presence of Registrar Prof R Usha on Tuesday.



SPMVV Vice Chancellor Prof V Uma and Registrar Prof R Usha with TOCIC coordinator Prof P Josthna and co-coordinator Dr D Sujatha on Tuesday

The TOCIC supports innovators, startups and institutions by providing financial assistance ranging from Rs 2 lakh to Rs 10 lakh based on the stage and nature of their projects.

Congratulating the TOCIC team, the Vice Chancellor appreciated their efforts in promoting innovation and entrepreneurship through the DSIR-PRISM programme.

She expressed hope that the team would continue supporting innovators and startups and bring further recognition to the University.

## క్వాంటమ్ టెక్నాలజీకి ఉజ్వల భవిష్యత్తు



తిరుపతి, జూలై 17 (కురుక్షేత్రం ప్రతినిధి): శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఎస్పీఎంవీవీ)లో సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అమరావతి క్వాంటమ్ వ్యాలీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ధృతి హాల్‌లో క్వాంటమ్ టెక్నాలజీస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల్లో క్వాంటమ్ సాంకేతికతలపై అవగాహన పెంపొందించి, పరిశోధన, ఆవిష్కరణల దిశగా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ మల్లికార్జున, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. వెంకటకృష్ణ, అమరావతి క్వాంటమ్ వ్యాలీ అడ్వైజర్ వెంకటస్వామి తాడికొండ, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సీఈఓ వెంకటేశ్వర్లు కేసినేని పాల్గొన్నారు. వెంకటేశ్వర్లు కేసినేని మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు సైన్స్ సిటీ కృషి చేస్తోందని తెలిపారు. హ్యాకథాన్‌లు, సౌత్ ఇండియా రాకెట్ చాలెంజ్ వంటి కార్యక్రమాల్లో పాల్గొని సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం వెంకటస్వామి తాడికొండ క్వాంటమ్ కంప్యూటింగ్, క్యూబిట్స్, సూపర్‌పోజిషన్, ఎంటాంగిల్‌మెంట్, క్వాంటమ్ ఎరర్ కరెక్షన్ వంటి అంశాలను వివరించారు. క్వాంటమ్ టెక్నాలజీ సైబర్ భద్రత, ఆరోగ్యరంగం, కృత్రిమ మేధస్సు, కమ్యూనికేషన్ తదితర రంగాల్లో కీలక పాత్ర పోషించనున్నదని తెలిపారు. సదస్సులో అధ్యాపకులు, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని వక్తలతో ప్రశ్నోత్తరాల ద్వారా సందేహాలు నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమ సమన్వయకర్తగా గణాంక శాస్త్ర విభాగాధిపతి డా. ఎం. శివపార్వతి వ్యవహరించారు. కార్యక్రమం కృతజ్ఞతలతో ముగిసింది.

## థాయ్‌లాండ్‌లో విద్యార్థినుల ప్రతిభ

**తిరుపతి రూరల్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థినులు అంతర్జాతీయ వేదికపై ప్రతిభ కనబరిచారు. బయోటెక్నాలజీ విభాగానికి చెందిన పి.హరిణిసూర్యం, ఫార్మా స్యూటికల్ సైన్సెస్ విభాగానికి చెందిన జి.శ్రీసాయి హర్షిత థాయ్‌లాండ్‌లోని ప్రిన్స్ ఆఫ్ సాంగ్‌క్లా యూనివర్సిటీ (పీఎస్‌యూ), పట్టానీ క్యాంపస్ నిర్వహించిన ఐదు రోజుల 'లీడర్‌షిప్ ఫర్ సస్టయినబుల్ డెవలప్‌మెంట్' అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని విశ్వ విద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. భారత్, మలేషియా, ఫిలిప్పిన్స్, థాయ్‌లాండ్ దేశాలకు చెందిన విద్యార్థులతో కలిసి పాల్గొన్న వీరు నాయకత్వ లక్షణాలు, బృంద సహకారం, భిన్న సంస్కృతుల అవగాహనతో పాటు ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్‌డీజీలు)పై అనుభవాత్మక శిక్షణ పొందారు. కార్యక్రమంలో భాగంగా పట్టానీ ప్రాంతంలోని సాంస్కృతిక, వ్యవసాయ కేంద్రాలను సందర్శించి సుస్థిర వ్యవసాయ విధానాలు, పశుపోషణ పద్ధతులను అధ్యయనం చేశారు. అనంతరం ఎస్‌డీజీ-1 (పేదరిక నిర్మూలన) అంశంపై వివిధ దేశాల విద్యార్థులతో కలిసి చర్చించి తమ ఆలోచనలను పంచుకున్నారు. విద్యార్థినుల ప్రతిభను ఎస్పీఎంవీవీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఉమా వెన్నం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.ఉషా, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి అభినందించారు.


**ప్రతిభ కనబరచిన విద్యార్థినులను అభినందిస్తున్న వీసీ ఉమా వెన్నెం, రిజిస్ట్రార్ ఉషా**



**Prof. S. Joshna Rani,
Institute of Pharmaceutical Technology,
Felicitated by Hon'ble Vice-Chancellor on Her Superannuation**

As we celebrate 80th Independence Day this month,
we renew our commitment to
knowledge, integrity, and service.
Let us together, shape a stronger
and more self-reliant India.

80th Independence Day



# చిగుళ్ల వ్యాధులపై కువైట్ ప్రొఫెసర్ ఉపన్యాసం

**ఆంధ్రనాడు, తిరుపతి, విద్యా, వైద్యం, జులై 3 :** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని అప్లైడ్ మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం పరస్పర చర్చా కార్యక్రమం జరిగింది. కువైట్ విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ ఆఫ్ డెంటిస్ట్రీ, బయోక్లినికల్ సైన్సెస్ విభాగం ఆచార్యులు డా. మారిబసప్ప కర్చెడ్ ముఖ్య అతిథిగా హాజరై డెంటల్ మైక్రోబయాలజీపై తన పరిశోధన అనుభవాలను పంచుకున్నారు. పీరియడాంటైటిస్ వ్యాధికి కారణమయ్యే బ్యాక్టీరియా, వాటి వ్యాధికారక లక్షణాలు, మానవులు, ప్రైమేట్లలో పీరియడాంటల్ వ్యాధికారక సూక్ష్మజీవుల జన్యు వైవిధ్యంపై వివరించారు. ఓరల్ మైక్రోబయోమ్ పరిశోధనలో నూతన పురోగతి, ఆధునిక మాలిక్యులర్ సాంకేతిక పద్ధతులు, సూక్ష్మజీవుల వైవిధ్య ప్రాముఖ్యతను తెలియజేశారు. విదేశాల్లో ఎం.ఎస్., పీహెచ్.డీ., పోస్ట్‌డాక్టోరల్ విద్యావకాశాలు, ఫెలోషిప్‌లు, పరిశోధన నిధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతర్జాతీయ పరిశోధన సహకారం, విద్యా మార్పిడి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఎం.ఎస్సి. అప్లైడ్ మైక్రోబయాలజీ, ఇండస్ట్రియల్ మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. విభాగాధిపతి డా. పి. సువర్ణలతాదేవి, అధ్యాపకులు డా. పి. ఉమామహేశ్వరిదేవి, డా. చండి కుమారి, డా. ఎం. వాణి, డా. కె. జ్ఞానేశ్వరి, ఎంబీఎస్ఐ కోఆర్డినేటర్ డా. కె. రుక్మిణి, ఎన్ఎస్ఎస్ పీవో హాజరయ్యారు. ప్రశ్నోత్తరాల్లో విద్యార్థులు పరిశోధన విధానాలు, వృత్తి అవకాశాలు, విదేశీ ఉన్నత విద్యపై సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం డెంటల్ మైక్రోబయాలజీలో ఆధునిక పరిశోధనలపై అవగాహన కల్పించి, ఉన్నత విద్య, పరిశోధనల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంచిందని నిర్వాహకులు తెలిపారు.



# "సే నో టు డ్రగ్స్" అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్** పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం "నషా ముక్త్ భారత్ అభియాన్"లో భాగంగా "సే నో టు డ్రగ్స్"పై ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అలాగే మహిళా వర్సిటీలోని బిజినెస్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధ్యాపకులు, విద్యార్థులందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, మాదకద్రవ్యాల రహిత సమాజానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రోగ్రాం ఆఫీసర్లు డా.వై.సునీత, డా.భార్గవి రెడ్డి, డా. మాధవి, డా.వై.అనిత, హెచ్ఓడి రేణుక పాల్గొన్నారు.




# బయోటెక్ ఆవిష్కరణలకు బిరాక్ నిధులపై అవగాహన

**తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** విద్యా శాఖ ఇన్నోవేషన్ సెల్ (ఎంఐసీ), ఏఐసీటీఈ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో శుక్రవారం యూట్యూబ్ లైవ్ సెషన్ నిర్వహించారు. 'ఉన్నత విద్యా సంస్థల్లో బయోటెక్ ఆవిష్కరణలకు నిధుల అవకాశాలు- బిరాక్ పథకాలు' అనే అంశంపై బిరాక్ సీనియర్ మేనేజర్ తరంజీత్ కౌర్ బయోటెక్ ఆవిష్కరణలు, పరిశోధన ప్రాజెక్టులు, స్టార్టప్‌లకు అవకాశాలు, నిధులు, అర్హతలు, దరఖాస్తు విధానం గురించి వివరించారు. తర్వాత ఐఐసీ కన్వీనర్ ఆచార్య చండీకుమారి మాట్లాడుతూ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఆధునిక పరిశోధనలపై అవగాహన అవసరం



మారిబసప్పతో అధ్యాపకులు, విద్యార్థినులు

**తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** దంత సూక్ష్మజీవ శాస్త్రంలో ఆధునిక పరిశోధనలపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని కువైట్ యూనివర్సిటీ ఆచార్యులు మారిబసప్ప పేర్కొన్నారు. మహిళా వర్సిటీ అప్లైడ్ మైక్రోబయాలజీ విభాగంలో శుక్రవారం విద్యార్థినులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. చిగుళ్ల వ్యాధికి కారణమయ్యే బ్యాక్టీరియా, వాటి వ్యాధికారక లక్షణాలను వివరించారు. విదేశీ వర్సిటీల్లో ఎంఎస్, పీహెచ్‌డీ, పీడీఎఫ్ కోర్సులు, అంతర్జాతీయ ఫెలోషిప్‌లు, పరిశోధన నిధులు, విదేశీ విద్యా మార్పిడి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ ఆచార్య విజయలక్ష్మి, మైక్రోబయాలజీ విభాగాధిపతి సువర్ణలతాదేవి, అధ్యాపకులు ఉమామహేశ్వరిదేవి, చండీకుమారి, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతితో చదువుల అనుసంధానం

## మహిళా వర్సిటీలో అంతర్జాతీయ బ్రిడ్జి కోర్సు

**తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** వేల ఏళ్ల చరిత్ర కలిగిన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆధ్యాత్మిక జీవనవిధానం, కుటుంబ వారసత్వ విలువలను అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేయడంతోపాటు విదేశీ విద్యార్థినుల్లో భారతీయ జీవన విధానంపై అవగాహన పెంపొందించేందుకు శ్రీపద్మావతి మహిళా వర్సిటీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వర్సిటీలో సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ (పీఎం-ఉష) పథకం సహకారంతో 'ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్' అంశంపై ప్రత్యేక బ్రిడ్జి కోర్సు నిర్వహించనున్నారు.

### వారసత్వం నుంచి యోగా వరకు..

ఈ కోర్సులో భారతీయ వారసత్వం, చరిత్ర, సంప్రదాయాలు, సంగీతం, నృత్యం, యోగా, ధ్యానం, వంటకాలు, సంప్రదాయ జీవన విధానం, సాంస్కృతిక విలువలపై సమగ్రంగా సిద్ధాంత, అనుభవాత్మక శిక్షణ అందించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, చర్చావేదికలు, బృంద పని, అనుభవాత్మక అభ్యాసం ద్వారా విద్యార్థినులు భారతీయ సంస్కృతిని లోతుగా అర్థం చేసుకొనే అవకాశం కల్పించనున్నారు.

### విదేశీ విద్యార్థినులకు దరఖాస్తుల ఆహ్వానం

సింగపూర్, థాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక, మలేషియా, స్వీడన్, అమెరికా, యూకే, వియత్నాం తదితర దేశాలకు చెందిన విద్యార్థినులతో పాటు భారతీయ వర్సిటీల్లో చదువుతున్న విదేశీ విద్యార్థినులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకుంటున్నారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థినులు ఒకే వేదికపై కలుసుకోవడం ద్వారా సాంస్కృతిక మార్పిడి, పరస్పర అవగాహన, విద్యా సహకారం మరింత బలోపేతం అవుతుందని వర్సిటీ ఇంటర్నేషన్ రిలేషన్స్ డీన్ ఆచార్య పి.విజయలక్ష్మి తెలిపారు.

### ఈనెల 20 వరకు అవకాశం

ఈ బ్రిడ్జ్ కోర్సుకు ఆసక్తి, అర్హులైన విదేశీ మహిళా అభ్యర్థులు ఈనెల 20లోపు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థినులకు ఎలాంటి రిజిస్ట్రేషన్ రుసుము ఉండదని, ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కోర్సుకు హాజరయ్యే విద్యార్థినులకు వర్సిటీ ప్రాంగణంలోనే ఉచిత వసతి, భారతీయ భోజనం, చెన్నై విమానాశ్రయం నుంచి ఉచిత రవాణా. విద్యా-సాంస్కృతిక క్షేత్రాల సందర్శన వంటి సదుపాయాలను కల్పిస్తున్నారు.

# క్రమశిక్షణతోనే జీవిత లక్ష్యం సాకారం



సమావేశంలో ప్రసంగిస్తున్న కోనప్రభ

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 30 (ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణతోనే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని విద్యార్థినులకు పద్మావతి వర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం ప్రాజెక్టు అసోసియేట్ డాక్టర్ కోనప్రభ తెలిపారు. పద్మావతి డిగ్రీ కాలేజీలో గురువారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె ప్రసంగించారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, కంప్యూటర్ పరిజ్ఞానం విద్యార్థి దశలోనే పెంపొందించుకోవాలని సూచించారు. సైకాలజిస్టు రుక్మిణి మాట్లాడుతూ.. సానుకూల దృక్పథం, క్రమశిక్షణ విజయానికి బలమైన పునాదులన్నారు. అధ్యాపకులు, పాల్గొన్నారు.



విద్యార్థినికి ధ్రువపత్రం అందజేస్తున్న డీన్ విజయలక్ష్మి

# సదస్సు ధ్రువపత్రాల ప్రదానం

**తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం, ఇండియన్ అడల్ట్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ దిల్లీ, సర్వోదయ మహిళా సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రెండ్రోజులుగా నిర్వహిస్తున్న సదస్సు మంగళవారం ముగిసింది. డీన్ విజయలక్ష్మి మాట్లాడుతూ సదస్సులో ఏడు సెషన్ల ద్వారా 40 మంది పరిశోధనా పత్రాలు, 1 ప్లీనరీ, 3 ప్యానల్ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. అనంతరం సదస్సులో పాల్గొన్న విద్యార్థినులకు ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. సదస్సు సంచాలకులు ఉమాదేవి, కో-ఆర్డినేటర్ ఆదినారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# త్రీడీ ప్రింటింగ్‌పై శిక్షణ



తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 30 (ఆంధ్రజ్యోతి): పద్మావతి మహిళా యూనివర్సిటీలోని విద్యార్థినులకు త్రీడీ ప్రింటింగ్ అంశంపై నాలుగు రోజులుగా బూట్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. గురువారం కోల్‌కతాకు చెందిన నిపుణులు ఫిను సబిద్, జినో జోషిలు సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌కు సంబంధించిన పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకటకృష్ణ, నైలిట్ సంస్థ ప్రతినిధి శ్రీరామపవన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు పోటీలు

**తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే:** ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో విద్యార్థినులకు మంగళవారం పలు పోటీలు నిర్వహించారు. వర్సిటీ అప్లైడ్ మైక్రో బయాలజీ విభాగం, మైక్రో బయాలజిస్ట్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఎంబీఎస్ఐ) ఆధ్వర్యంలో సూక్ష్మ వీక్షణ స్టూడెంట్ యూనిట్ సహకారంతో పోటీలు జరిగాయి. విద్యార్థినులకు పోస్టర్ మేకింగ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విభాగాధిపతి సువర్ణలతాదేవి, అధ్యాపకులు ఉమామహేశ్వరిదేవి, చండీకుమారి, జయమాధురి, జ్ఞానేశ్వరి, వాణి, రుక్మిణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ - పద్మావతి యూనివర్సిటీ సంయుక్తంగా ఎంబీఏ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించాయి. జిల్లా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అధికారి పద్మజ, రీసోర్స్ పర్సన్ ప్రొఫెసర్ శోభారాణి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం, పద్మావతి వర్సిటీ స్కిల్ డెవలప్‌మెంట్ కో-ఆర్డినేటర్ రమీజాబీ మాట్లాడారు. ఉద్యోగ అవకాశాలు, పోటీ పరీక్షలకు అవసరమైన సన్నద్ధత, కెరీర్ కౌన్సెలింగ్ ప్రాముఖ్యత, వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, పట్టుదల, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలతో పాటు భవిష్యత్తులో రానున్న అవకాశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర సమాచారం అందించడంతో పాటు విద్యార్థులు అడిగిన సందేహాలను నివత్తి చేశారు.

# ఎన్ఈపీ-2020తో విద్యారంగంలో విప్లవాత్మక మార్పు



ప్రొఫెసర్ రామిరెడ్డిని సత్కరిస్తున్న అధ్యాపకులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 29(ఆంధ్రజ్యోతి): నూతన జాతీయ విద్యా విధానం-2020తో దేశంలోని విద్యారంగంలో విప్లవాత్మక మార్పు వచ్చినట్టు అఖిల భారత శిక్షక్ మహా సంఘ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వైవీ రామిరెడ్డి పేర్కొన్నారు. పద్మావతి మహిళా యూనివర్సిటీలో ఎన్ఈపీ-2020 వార్షికోత్సవం సందర్భంగా చేపట్టిన కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రత్యేకించి ఉన్నత విద్యారంగంలో కాలానుగుణమైన మార్పు వచ్చినట్టు ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అధ్యాపకులు అనిత, విజయలక్ష్మి, రేణుక, ఆముదవల్లి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**Published by: Central Networking Facility (CNF), Sri Padmavati Mahila Visvavidyalayam (Women's University), Tirupati-517502**